పెళ్ళి పరీక్ష

'తమరిని అయ్యగారు రమ్మంటున్నారండి.'

శేఖరం వ్రాస్తూన్న కాగితం ముగించి, దాన్ని సరియైనచోటపెట్టి తల ఎత్తాడు. తన పని నిర్వర్తించుకుని వెళ్ళిపోయాడు అప్పన్న.

'ఈ రమ్మనడం గంటకి పదిసార్లలే ఉండే ఇవాళ!' అనుకున్నాడు గుమాస్తా శేఖరం. టి. యస్. ఓ. ఆనందరావు పంతులు చాలా మంచివాడని ప్రతీతి. అతని మంచితనం శేఖరానికి తెల్సును కూడా - బాగా. సామాన్య పరిస్థితుల్లో గుమాస్తాలని అల్లరిచేసే తరహా కాదు. ఎంతో అవసరం ఉంటేకాని గుమాస్తాని గదిలోకి పిలిపించుకోడు.

ఇన్నాళ్ళనించీ ఈ పిలుపులు శేఖరానికి చాలా అలవాటు లేవు. కాని, నిన్నటినించీ మాత్రం ఆఫీసరు తనని పదేపదే గదికి పిలిపిస్తున్నాడు.

ఉదయం రెండుసార్లూ పిలవడం పెద్ద

పై అధికారి సాధింపులు పడలేనిగుమాస్తా, పిల్ల నివ్వాలనుకొనే పెద్దమనిషి పరీక్షకి నిలవగలడా?

పంపుతాను'

'కాస్త త్వరపడుతూ ఉండాలి శేఖరం, పనులలో. రిటర్నులు వెళ్ళకపోతే, మాశావ్, హెడ్ఆఫీసునించి టెలిగ్రాము రిమైండర్లు - అయినా, ఆలస్యం ఎందుకవాలి?'

'రిటర్నులు సెంటర్లన్నిటినించీ నిన్ననే వచ్చాయండి...'

'ఆ సంగతి నాకు తెలీదూ?...సరే, అయినా నిన్ను నే పడగవలసిన అవసరం రాకూడదు...వెళ్ళి వేగం పూర్తిచెయ్యి. తొందరఅని కాదులే-శాంతంగా చెయ్యి.. అయినా...'

శేఖరం నవ్వుకున్నాడు ఆయన ఛాంద

నేర్చుకోలేదు.'

'అరే...అమ్మాయిలుకూడా నేర్చుకొంటూన్న కాలంలో నువ్వు...సరే - ఏం చేస్తాం? మన కరెస్పాండెన్సుకి బాగుంటుంది; అనుకున్నాను. సరేలే. వెళ్ళు...'

శేఖరానికి కొంచెం చిరాకు వేసింది. ఈపాటి ప్రశ్నకోసం ఇంత ఉపోద్ఘాతమూ అంత ఉపసంహారమూ ఏమిటని. 'ముసలితనం వస్తూందిగా...ఛాందసత్వం పెరుగుతోంది' అనుకున్నాడు కొంతసేపటికి.

ఆనందరావుగారికి నలభై అయిదు సంవత్సరాలు తక్కువ ఉండవు. అందుచేత శేఖరం ఉద్దేశానికి కాస్త బలం వచ్చింది. కొంచెం నెరసిన జుత్తూ, నాతిస్థూలమైన కాయమూ, చక్కగా పెరిగిన పెద్ద మీసాలూ, గోల్డురిమ్ము సులోచనాలూ తెల్లని ధోవతిమీద తెల్లటి చొక్కా, ఆయన ఆకృతిని చాలా అభిమానయుతం చేస్తాయి. ప్రకాశవంతమైన కళ్ళూ, సుమారుగా ఎప్పుడూ ఉండే ముఖాన చిరునవ్వూ అతని నొక దయామయుడిగా తోస్తాయి.

శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాథరావు

అవసరంకోసమేమీ కాదు. మొదటిసారి ఏదో డ్రాఫ్టింగ్ పొరపాటు చూపడానికీ,

సరిపెట్టమని చెప్పడానికీని. ఆ విషయాలు మార్జిన్‌లో నోట్‌చేస్తే చాలదూ? కాని, తనని ప్రత్యేకమూ పిలిపించి చెప్పాడు... 'ఈ డ్రాఫ్టు ఇలాగేనా రాయాలి? పనులు కాస్త ఆలోచించి చెయ్యవద్దూ?...'

రెండోసారి మరీ *Silly* గా ఉంది.

'కరెంటు రిటర్నులన్నీ వచ్చాయా?'

'వచ్చాయండి.'

'కన్సోలిడేట్ చేశావా?'

'చేశానండి.'

'ఫారాలు సిద్ధంగా ఉన్నాయా రిటర్న్ పెయ్యడానికి?'

'ఉన్నాయండి.'

'ఐతే, ఇంకా రిటర్న్ ఎందుకు తయారవలేదు?'

'అయిపోయిందండీ...మీ సంతకానికి

సత్యానికి.

ఇప్పుడు మూడోపిలుపు...శేఖరం లేచి వెళ్ళాడు.

ఆనందరావు తలవంచుకుని ఏదో తీవ్రంగా రాసేస్తున్నాడు. శేఖరం రాకని ఆయన గమనించనేలేదు. నాలుగైదు నిమిషాలు శేఖరం అలాగే నిలుచబడ్డాడు.

ఇంతట్లో ఆయన తలఎత్తి, 'ఎంతసేపై వచ్చావ్?' అన్నాడు.

'ఇప్పుడేనండి...'

'ఏం వచ్చావ్?'

'పిలచారుట?'

'ఓహో!...అదా? ని న్నేదో అడుగుదామనుకుంటున్నాను. అదేమిటంటే- నీకు షార్ట్‌హేండ్ వచ్చునా?'

'రాదండి...టైపేకాని, షార్ట్‌హేండ్

శేఖరం తన సీటులో కూర్చుని ఆయన ఆకృతికీ తన విషయంలో ప్రవర్తనకీ భిన్నమైన దృష్యాన్ని గురించి ఆలోచించుకుంటున్నాడు. ఏమైనా కాని, ఏదో అసామాన్య కారణం ఆయన ప్రవర్తనకి వెనుక ఉందా? లేక ఇది రానున్న వృద్ధాప్యానికీ, ఛాంద

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిశ్శక్త, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.

సి. సి. ఏ శ్రీకంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

సత్వానికీ, నాందీ మాత్రమా? బహుశా ఈ రోజుతో ఆయన తనకే తెలియకుండా ముసలితనపు పరిహద్దుల్లో కాలు పెడుతు న్నాడు. ఆ ఫలితం మొదటిసారి తనమీద పడి ఉంటుంది!

ఒక్కసారి తన ఆలోచనలకి నవ్వుకుని గుమాస్తా శేఖరం కలం పుచ్చుకుని కోంప్స్ నింపడం మొదలుపెట్టాడు. గడియారం మూడు కొట్టింది.

అప్పన్నని పిలిచి, టీ తెప్పించుకుని తాగి మళ్లా పనిలో పడ్డాడు. అయిదయేక పోదామని లేచి, కాగితాలన్నీ సర్దు తూంటే, ఆనందరావుగారు మళ్లా పిల చారు...

చుట్టూ ఉన్న గుమాస్తాలంతా వెళ్లిపో తున్నారు. ఆనందరావుగారి హయాంలో గుమాస్తాలు అయిదు తరువాత ఆఫీసులో ఉండనక్కర్లేదు.

'రిటర్న్లన్నీ వేశావా శేఖరం?'

'*E.* ఫారమ్, అరవై స్టాలుగూ తప్ప మిగిలినవి వేశానండి'

'ఇంటికి వెళ్లిపోతున్నావా?'

'మీ రుండమంటే..'

ఆ మాట అందామని శేఖరం అనుకో లేదు. కాని, గుమాస్తాలో మూర్తీభవించిన బానిసత్వం అతనిచేత ఆ మాట ననిపిం చింది.

ఆనందరావుగారు కుర్చీలోంచి లేచి, 'సరే......వెళ్లు' అన్నారు. బ్రతికానురా అని శేఖరం ఇంటికి దారితీశాడు.

* * *

శేఖరం సామాన్య కుటుంబానికి చెందిన వాడు. అన్న వెంకట్రావు ఉపాధ్యాయు డుగా పనిచేస్తున్నాడు ఎలిమెంటరీ బడిలో. ఇచ్చే అరవైఅయిదు రూపాయి లతో, పిల్లలు లేరు కనక నలుగురూ బ్రతికాం అనిపించుకుంటున్నారు. శేఖ రాన్ని పెదతండ్రి పిల్లలు లేక అభిమా నంతో ఇంటర్ దాకా చదివించాడు. అప్పటి కాయనకే శక్తిలేక, మానివేశాడు చదువు.

అన్నకి తోడైతే కొంత సంసారం చక్క దిద్దుకోవచ్చునని, శేఖరం గుమాస్తాగా చేరాడు — సర్వీస్ కమిషన్ ప్యాసయి. నానా శ్రమలూ పడి తన డివిజన్‌లో నే వేయించుకుని, అన్నకి సహాయపడుతు న్నాడు. ఇరవై రెండేళ్ల వయస్సు వచ్చినా, జీవితం అంటే బాగా అర్థంకాని అమాయకుడు.

ఆఫీసర్ గురించి ఆలోచించుకుంటూ పరధ్యానంగా ఇంటికి వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. ఉదయం వెళ్లడమూ, ఇప్పుడు రావడమూను. ఇంకా, దురదృష్టం కొద్దీ శేఖరం మెదడు యంత్రం కాలేదు.

వదిన కాఫీ తెచ్చిఇస్తూ......'అలాగ ఉన్నావేం?' అన్నది.

'పని ఎక్కువ చేసి...' అని, కాఫీ తీసుకుని, 'అన్నయ్య రాలేదూ?' అన్నాడు.

'రారులే...ఇన్స్పెక్టరుగారి అమ్మాయికి ప్రయివేటు చెప్పమన్నారట. ఇవాళనించీ సాయంకాలం అక్కడ ఓ గంట పని.'

గ్లాసు తీసుకుని వదిన లోపలికి వెళ్ళిపో యింది. తల దువ్వుకుని కొంచెం విశ్రాంతి కోసం ఊళ్ళోకి బయలుదేరాడు శేఖరం.

ఆ వేళ అతను చాలా అలసిపోయి ఉన్నాడు. తిన్నగా ఊరవతలికి పోయి, ఎండిపోయిన నది ఇసుకతిన్నెలలో నడిచి నడిచి, అలసిపోయి, మానవుల దృష్టికి అందకుండా ఒకదగ్గర ఏకాంతంగా నిర్మల వాతావరణంలో కూర్చున్నాడు.

ఆ అపూర్వ ఏకాంతం అతనిలోని వ్యక్తిత్వాన్ని బైటికి తీసుకునివచ్చింది. అతనేదో ఇంతకుముందెరుగని తేలికతనం పొందుతున్నాడు. దూరంగా కనిపిస్తోన్న కొండలూ, పచ్చగా చెట్లూ, ఎండిపోయిన నదీ, కనుచూపుమేర నిర్మానుష్యతా, శేఖ రానికి మత్తు కలిగిస్తున్నాయి.

ఆఫీసూ, ఆఫీసరూ, ఇతరప్రపంచమూ, నెలకి డెబ్భై రూపాయలూ, వార్తాపత్రి కలూ, అన్నీ ఏవో మూర్ఖత్వంగా అతనికి కనిపిస్తున్నాయి. ఒక్కసారి అతనికి హృదయమంతా తేలికపడింది. చాలాసే పక్కడ కూర్చుని తన ఆలోచనా ప్రవా హాన్ని అడ్డులేకుండా పోనిచ్చాడు...

హఠాత్తుగా అతనికి ఒక సందేహం వచ్చింది...'జీవితంలో నేను సాధించిన దేమిటి? సాధించబోయే దేమిటి?' అని. జవాబుకోసం తడుముకున్నాడు. ఏమీ దొరకలేదు. తినడం, తిరగడంతో పూర్వా ర్ధాలు గడిచాయి. ఇప్పుడు ఆఫీసర్ చెప్పిన పని చెయ్యడమూ, ఆ బానిసత్వానికి ఫలి తంగా ప్రభుత్వం ఇచ్చే రూకలని తిన డమూ — అతనిదైనందిన జీవితభాగాలు. అవే అతని పరమార్థాలు.

'ఈ అంకె ఎలాగ వచ్చింది?'

'ఈ రిటర్న్ ఇంత ఆలస్యం ఎందు కయింది?'

'ఆ డ్రాఫ్ట్ వ్రాశావా?'

'ఆ కాగితాలు ఇంకా సంతకానికి ఇవ్వ లేదేం?'

ఇలాంటి ఇంకో కొన్ని ప్రశ్నలకి తల వంచుకొని సమాధానా లివ్వడం తన విధి. బజారులో రేవన్ డిపో పెట్టి అమ్ముతోన్న వ్యాపారి, నిరక్షరకుక్షి అయినా, రాగానే ఆసనం ఇచ్చి ఆదరించే ఆఫీసర్, గుమాస్తా వచ్చి నిలబడితే 'ఎందుకు?' అని అడిగే సరికి, కాలం గడిచిపోతుంది.

ఈ రోజు, ఉదాహరణకి, తన పని ఎలాగ ఉంది ఆఫీసులో?

కాలింగ్ బెల్. 'వస్తున్నా బాబూ..!' అప్పన్న గొంతు.

'శేఖరాన్ని ఇలాగ రమ్మను' ఆఫీసరు.

'తమర్ని అయ్యగారు రమ్మంటున్నా రండి' అప్పన్న.

ఒకటి, రెండు—పది...ఎన్ని సార్లయినా లేచి, చేతిలో పని వదలి వెళ్ళాలి సిందే. మానవత్వాన్ని విస్మరించి అధి కారం చెలాయిస్తోంటే, ఆత్మాభిమా నాన్ని మరచి అణగి ఉండాల్సిందే...

శేఖరానికి ఏడుపు వస్తోంది. ఇంతకు ముందతను ఇలాగ ఆత్మపరీక్ష చేసుకొనే అవకాశం కలుగలేదు. తన నిజస్థితి చూసు కుంటే ఇలాగ ఉంది...

వెన్నెల పూర్తిగా వచ్చింది. అర్థ వ్యథిత హృదయంతో శేఖరం ఇంటికి మర లాడు.

* * *

మరునాడు మామూలుగా గడిచిపోతుం దనే ఆశ లేదు శేఖరానికి...ఏ నిమిషంలో ఆఫీసరుమీద తిరుగుబాటు చేస్తానో అని అతన్నొక అనుమానం పీడిస్తోంది.

ఇంగ్లీషు విద్యాబోధిని

ఒకరి సహాయ మక్కరలేకయే ఆంగ్ల భాషను తేలికగ నేర్చుకొనుటకు వీలుగ వ్రాయబడినది. 80 దినములలో మంచి భాషాజ్ఞానమును నేర్వవచ్చును. వెల 1-0-0

ఆధునిక కామశాస్త్రము

స్త్రీ పురుషులకు సంబంధించిన అనేక రహస్య విషయములు, పాశ్చాత్యుల పద్ధతులు మున్నగునవి విపులీకరింపబడినవి. వెల 2-0-0. పోస్టుఖర్చు వేరు.

ఈశ్వరి & కో

పోస్టుబాక్సు 139 - మద్రాసు



ఉదయం పది అయేసరికి వెళ్లి తన సీటులో కూర్చున్నాడు. ఆరోజు ఆనందరావు కేంపు పోయాడని తెలియడం అతనికి చాలా సంతృప్తిని కలిగించింది.

అంకెలు కాలమ్స్‌లో వేస్తూ, సరిచూస్తూ, కలుపుతూ, పని చేస్తున్నాడు శేఖరం. ఆ రిటర్న్ అయిపోతే ఇంక అర్జెంట్ రిటర్న్లన్నీ సిద్ధం అయినట్లే.

రెండయింది. చెయ్యవలసిన రిటర్న్లన్నీ పూర్తయాయి. ఇంక డ్రాఫ్టులు రాయాలి. కాస్త కాఫీ త్రాగివస్తే?

అతనికి అడ్డేమీ కనిపించలేదు. వెళ్లాడు.

హోటలులో ఎవరో స్నేహితులు కనిపించారు. వాళ్ళతో మాటలాడి తిరిగి వచ్చేసరికి మూడయింది.

ఆవేళ అయిదూ అయేసరికి ఒక్క పేజీ మాత్రం వ్రాశాడు...ఇంకా ఒక్క డ్రాఫ్టుకూడా పూర్తి అవలేదు.

ఇంటికి వెళ్దామని లేచాడు. ఆవేళ అతనికున్న స్వాతంత్ర్యమూ, స్వేచ్ఛా అతనికి మత్తు కలిగించాయి. మరునాడు ఆనందరావువస్తే ఈ స్వేచ్ఛ లేకుండా ఎలాగ ఉంటుందో ఆలోచనా మాత్రంగా కూడా అతని మనస్సు వికలత పెడుతోంది.

ఆ సాయంత్రం అతను మళ్ళా ఏకాంత స్థలానికి పోయి కొన్ని నిముషాలు గడిపాడు...పూర్తి సెలవురోజులాగ ఉందతని కారోజు.

మరునాడు ఆఫీసులో టి. యస్. ఓ ప్రత్యక్ష్యం అయ్యాడు. మళ్లా పిలుపులు..

'నిన్నటి పని బకాయి ఎందుకుంది? ఒక్క జవాబుకూడా డ్రాఫ్ట్ చెయ్యలేదు. ఆడుకుంటున్నావా?'

శేఖరం తెల్లబోయాడు...నిన్న తాను అనుభవించిన స్వేచ్ఛకి వడ్డీతో చీవాట్లు తగులుతూన్నట్లుంది.

'నిన్న కొంచెం ఒంట్లో బాగులేక చెయ్యలేకపోయానండి. ఇవేళ పూర్తి చేస్తాను.'

'ఇవాళ చెయ్యవలసినవి? - రేపటికి వాయిదా వేస్తావు కుర్రవాళ్లకి ఉద్యోగాలిచ్చి భరించడమే కష్టమోయ్. పోనీ, ఉపకారం చేద్దామని నీకు ఇక్కడ ఉద్యోగం ఇచ్చాను. నా పనికి లోపం చేసి—'

'ఇవేళ ఎలాగైనా పూర్తిచేస్తానండి'— శేఖరం మనసు చాలా బాధపడుతోంది. ఒక్కసారి తిరగబడదామని ఉందతనికి. కాని...

'సరే – కాని, పని విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాలి'

'సరేనండి'

అతను నీరసంగా సీటు దగ్గరకి కదిలి, కలం తీశాడు. చాలా తొందరగా రాస్తున్నాడు.

రెండయేసరికి బకాయిపని చాలావరకు పూర్తయింది. కలం క్రిందపెట్టి కొంచెం విశ్రాంతి తీసుకుని, అప్పన్నని టీకి పంపాడు. ఇంతటిలో ఆనందరావు అతని సీటుదగ్గరికి వచ్చాడు.

స్ప్రింగులాగ లేచి నిలబడ్డాడు శేఖరం.

'ఎంతవరకూ అయింది?'

'ఇంక ఒక్కటి రాస్తే నిన్నటి పని పూర్తవుతుందండి'

ఆనందరావు డ్రాఫ్టులని తీసిచూశారు. అతని ముఖంలో కొంచెం సంతృప్తి కనిపించింది.

'నాకు తెలుసునోయ్ నువ్వు పని చెయ్యగలవని. బద్ధకం అన్నది ఉందో మహా దరిద్రం అనుకో...ఎంత వడలువంచి పనిచేస్తే అంత ఫలితం. సరే...కానీ'

ఆయన వెళ్లిపోయాడు. ఆ ఆగమనం ఎందుకో శేఖరానికేమీ అర్థంకాలేదు. టీ తాగి మళ్లీ కలం తీశాడు.

అయిదు కొట్టేసరికి రెండు రోజుల పనీ పూర్తిచేసి వేళ్లు విరుచుకుని, సంతృప్తిగా ఆఫీసర్ గదిలోకి నడిచాడు శేఖరం. అక్కడా, అక్కడా కొన్ని లోపాలని చూపినా, మొత్తంమీద చాలా అసంతృప్తిని వెలిబుచ్చలేదు ఆఫీసర్. వాటిని ఫెయిర్ కాపీయింగ్‌కి ఇస్తూంటే టెలిగ్రాం బంట్రోతు వచ్చాడు. శేఖరం గుండె జల్లుమన్నది.

ఏ వికారమూ లేకుండా, ఆఫీసర్ టెలిగ్రాం తీసుకుని చదివి, శేఖరాన్ని చదవమని ఇచ్చాడు...అది డి. యస్. ఓ నించి ఏదో రిపోర్టు తిరుగు టపాలో పంపమని.

'ఏంచేద్దాం?' – ఆఫీసర్.

శేఖరం తెల్లబోయాడు...'మీ ఇష్టం'

'రాత్రి కాస్త ఇంటికిరా ... డిక్టేట్ చేస్తాను. టైప్ చేద్దూగాని. భోజనం చెయ్యగానే రా.'

రెండో గుమాస్తా శేషగిరిని రమ్మనకూడదా అనుకున్నాడు ఆమాటే అడుగుదామనుకున్నాడు...కాని, గుమాస్తా – ఆఫీసరుని ఎలాగ అడుగుతాడు?

'అలాగేనండి' అన్నాడు హతాశుడై. ఆనందరావుమీదమాత్రం చాలా కోపం వచ్చింది. ఏమాత్రం ధనం ఉన్నా, ఈ దరిద్రపు ఉద్యోగాన్ని తత్క్షణం వదలి వేరే ఏమిటి చెయ్యగలిగినా ఎంత నయం! పగలల్లా, గౌరవం లేని పరిసరాలలో విశ్రాంతి లేకుండా, వ్రాత పరికరంతో తానొక పరికరమై పనిచెయ్యడం...ఈరోజు రాత్రి కూడా విశ్రాంతి లేకుండా అతని ఇంటికి వెళ్ళి పనిచెయ్యాలి! గుమాస్తా!

'ఎనిమిదికి వస్తానండి.'

నీరసంగా బయటికి నడిచాడు.

* * *

రాత్రి ఎనిమిదయేసరికి ఆనందరావు గదిలో కూర్చుని శేఖరం ఆయన చెప్పేదంతా టైప్ చేస్తున్నాడు. డి. యస్. ఓ కి ఇచ్చే రిపోర్టులో స్వంత లోపాలని కప్పిపుచ్చుకుకొందుకు ఆయన పడే పాట్లూ, అధికారుల అంతర్విషయాలూ గమనించి మధ్యన అతను నవ్వుకుంటూ పనిసాగిస్తున్నాడు. ఎప్పటికైనా ఈ పని పూర్తవుతుందా, హాయి హాయిగా తన ఇంట్లో పడుకుందామా అని అతని దృష్టి.

తొమ్మిదయేసరికి, డిక్టేషన్ ఆపి, ఆనంద

21,000 టాన్‌సిల్సు కేసులకు పైగా టాన్‌సినాల్ మందులచే ఆపరేషన్ లేకనే గ్యారంటీగా కుదిర్చిరి. సమస్త గొంతువ్యాధులకు మంచిమందు పత్యం లేదు. 40 రోజులకు 9-0-0. 20 రోజులకు 5-0-0.

నాసిరినాల్ :- ముక్కులో కండలు పెరుగుట, వాసన తెలియకుండుట, తలనొప్పి వీటిని ఆపరేషన్ లేకుండా కుదుర్చును. పెద్దబుడ్డి 4-8-0; చిన్నబుడ్డి 2-8-0 అన్ని మందులషాపుల్లో దొరకును. ఆర్డరుతో ½ సొమ్ము అడ్వాన్సు పంపాలి. గొంతు, ముక్కు, చెవివ్యాధులకు టాన్‌సిల్సు & వైటాలిటీ స్పెషలిస్టు డాక్టర్ అప్పారావుగారి సలహా పొందండి.

టాన్‌సినాల్ లేబరేటరి 58, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు.

రావు 'శశీ' అని కేక వేశాడు. లోపలనించి 'ఎందుకండీ?' అని ప్రతిప్రశ్న.

'కాఫీ అయితే తీసుకురా అమ్మా'

శశి కాఫీ రెండు కప్పులతో తెచ్చి టేబిల్ మీద పెడుతోంటే శేఖరానికి చిన్న షాక్ కొట్టినట్లైంది.. బద్ధకం అంతా పోయి ఒక్కసారి మనసూ తానూ - ఏనిమేట్ అయ్యారు

కాఫీ పూర్తిచేశాక, శశిమళ్లీ వచ్చి కప్పులు తీసుకుని వెళ్లిపోయింది. 'ఎంత సౌందర్యం!' అనుకుని, శేఖరం మళ్ళా కష్టంగా పనిలోకి మనస్సుని త్రోశాడు.

రాత్రి ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు అతను గుమ్మం దాటేదాకా చాలాసార్లు వెనుదిరిగి చూస్తూనే ఉన్నాడు.

* * *

రాత్రి పదిన్నర అయింది శేఖరం ఇంట్లోకి వచ్చేసరికి. ఆలశ్యంగా వచ్చి అందరినీ లేపటం ఎందుకని అతను తిన్నగా గదిలోకిపోయి పడుకున్నాడు. అన్నా, వదినా ఏవో మాట్లాడుకుంటున్నారు.

'—ఆ చీర ఇప్పుడెందుకూ? అప్పుడు అవసరంకొద్దీ చెప్పాను కావాలని. దగ్గర డబ్బు సిద్ధంగాలేదు. ఊరుకున్నారు. మరదికి సరియైన బట్టలు లేవు. పాపం, ఆఫీసులో ఎలాగ మసులుతాడు? అన్నీ అయేక చూసుకోవచ్చును లెండి'

'కొంచెం లోను తీసుకుంటానులే... నిజమే వాడికి బట్టలులేవు. ఎందుకని అడగలేదు. వాడి జీతమూ మనం చేసిన అప్పులు పూడ్చుడానికే వాడుతున్నాము. ఈ నెల వాడిజీతం వాడి బట్టలకే వదిలేస్తే సరి'

శేఖరం గుండె జల్లుమన్నది. ఇంట్లో ఇంత క్లుప్తంగా చేసి, శ్రమపడుతున్నారని అతనికి తెలీదు.

'అదీకాక - ఇంక అతని పెళ్లిమాట చూడకపోతే ఎలాగ? దానికీ డబ్బు కావాలి. కానియ్యండి...ఎలాగో చేద్దాం. మన ప్రయత్నంమీద మనం ఉండాలిగా!'

శశిరేఖా, టైపురైటరూ, కాఫీ కప్పూ, శేఖరానికి ఒక్కసారి జ్ఞప్తికి వచ్చాయి.

కాని, తనకీ, శశిరేఖకీ మధ్యన చాలా అంతస్థు లున్నాయి.

తాను, ఆపూట భత్యంకోసం బ్రతుకుతోన్న గుమాస్తా... వెనక వెంటున్నర భూమిలేని పేదవాడు.

ఆయన పూర్వావతారం గుమాస్తా అయి ఉండవచ్చు. కాని ఇప్పుడాయన ఆఫీసర్.. ఇరవై వేలు రొఖ్ఖమూ, వెనకాల భూములూ అవీ ఉన్న ధనవంతుడు.

కాని, ఏదైనా అదృష్టంకొద్దీ...

తన మూర్ఖత్వానికి తానే నవ్వుకొని, కళ్లు మూశాడు శేఖరం. తెల్లవార్లూ అతను కలలు కంటున్నాడు.

మరునాడు మామూలుగా ఆఫీసుకి వెళ్లే సరికి రాత్రి ఆలోచనలన్నీ మరలివచ్చాయి. ఆనందరావు అంటే అతనికి ఈర్ష్యా కోపమూ నెమ్మదిగా ప్రారంభిస్తున్నాయి. తాను వాళ్లందరికీ ఎన్నో మెట్లు క్రిందకి ఉన్నాననే భావం అతనిలో తీవ్ర భావాలని కలిగిస్తున్నాయి.

విద్యార్థిగా ఉండేటప్పుడు నాటకాలలో శేఖరానికి ఆఫీసరు పాత్రలూ, యువరాజుల పాత్రలూ ఇచ్చేవారు. చిన్నప్పుడు తన జాతకం చూసి, తనకి రాజయోగం ఉందని చెప్పేరుట. అది నిజమే అయి, ఆ దశ అంతిమూ అయి, ఈనాటికి తిరిగి గుమాస్తాగిరికి దిగజారేడు!

ఒక్కసారి ముందరి పిజియన్ హోల్సూ, ఫైల్సూ, పేడ్లూ, ట్రేలూ అతన్ని సత్యంలోకి లాగుకొని వచ్చాయి. కలం తీశాడు.

కాని, కలం సాగడంలేదు. పేదరికమూ, ఆత్మలని చంపుకున్న గుమాస్తాల దైన్యమూ, తన జీవితమూ, శశిరేఖకీ తనకీ మధ్య దూరమూ ఇవన్నీ అతని మనస్సుని క్షోభింపజేస్తున్నాయి.

కాలింగ్ బెల్.

'చిత్తం బాబూ!'

'శేఖరాన్ని పిలూ!'

అప్పన్న వచ్చి ఆఫీసర్ ఆజ్ఞని చెప్ప

★ ఉగాది అభివందనములు ★

రాజాగోల్డు కవరింగ.కంపెనీ (రిజిష్టర్డు)

రాజాబిల్డింగ్సు ★ మచిలీపట్నం



★

గ్యారంటీకీ, పని నైపుణ్యానికీ; మన్నికకు ప్రసిద్ధిపొందిన రాజా ఆభరణములను ధరించండి. రాజా ఆభరణములు అమూల్య లోహపు ముక్కలపైన అసలు బంగారురేకును వేడివల్ల అతికింపబడిన కట్టు, రేకు తీగెలతో తయారుచేయబడినవి.

★

10 సం॥ గ్యారంటీ

★

ఆర్డరు పంపినవెంటనే V. P. ద్వారా పంపబడును

ప్యాకింగు పోస్టేజి 1-0-0 అదనము

యితర వివరములకై వ్రాయండి.

చెప్పాడు. శేఖరం కుర్చీలోంచి లేవలేదు. ఆఫీసర్ తనని అవమానిస్తున్నట్లు భావించాడు. ఈ పని చాలా చిన్నదయినా ఉన్నా, స్లిప్ రాయక, తన కెందుకు రమ్మనాలి?

కాని, అంతరంగం అతనికి పిరికిమందు పోస్తోంది. ఆయన కెందుకు కోపం తెప్పించాలి? ఏదో పెద్దవాడు...ఏమైనా, ఆఫీసరు—

అతని దౌర్బల్యం అతన్ని జయించింది. లేచి ఆఫీసర్ గదిలోకి వెళ్ళాడు. ఆయన కొంచెం కోపంగా చూసి 'ఈ డ్రాఫ్టేమిటి?' అన్నాడు.

శేఖరం తెల్లబోయాడు. దానినిండా చాలా తప్పులు మార్కు చేశాడు.

'ఇలాగేనా డ్రాఫ్టు చెయ్యడం?'

గుమాస్తాకి కోపం పాదరసంలాగ ప్రాకుతోంది. పరిస్థితులు అతనినిపట్టి ఆపుతున్నాయి. అతను మౌనంగా ఊరుకున్నాడు.

'కొంచెం కళ్లు ఉపయోగించు. వెళ్లు'

కష్టంగా వెనుదిరిగాడు ఆఫీసర్ గదినించి శేఖరం. అడుగడుగునా అతనిగుండె బరువెక్కుతూంది. ఎంత నికృష్టమైనది, తన జీవనం!

కాగితంమీద కలం పెట్టలేకపోయాడు. కళ్లు ఉపయోగించాలి! ఎంత అధికారం! ఇంతకన్న బడిపంతులు ఉద్యోగం ఎంత నయం! గౌరవం ఇచ్చి గౌరవం పుచ్చుకోవడమైనా వాళ్లకి తెలుస్తుంది!

గడియారం తిరుగుతోంది. అతని మనస్సులో ఆలోచనలు వందలు వేలయ్యాయి.

రెండు కొట్టింది.

మళ్లా కాలింగ్ బెల్. కొంచెం సేపట్లో అప్పన్న పిలుపు.

పళ్ళలోనించి తెల్లకాగితం తీశాడు శేఖరం. ఉద్రేకాన్ని అణచుకుని, వ్రాశాడు:

'గౌరవం ఇచ్చి, గుమాస్తాలనికూడా మనుష్యులుగా, పరిస్థితులకి లొంగిన అభాగ్యులుగా, గుర్తించలేని మీ ప్రవర్తనకి అసమ్మతిసూచకంగా నా రెజిగ్నేషన్ దాఖలు చేస్తున్నాను.

మన మందరమూ, ముందర మానవులం. తరువాత ఉద్యోగులమూను. కేవలం మీ పదవి మిమ్మల్ని మానవాతీతులుగా చేస్తే చాలా విచారించవలసిన పొరబాటుని మీరు నిజం అనుకుంటున్నారు.

మీలాగే మాకూ సంసారాలూ, గౌరవించేవారూ, అన్నీ ఉన్నాయి. ఈ విషయం మీ రెంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. దయఉంచి నా రెజిగ్నేషన్ని అంగీకరించండి...'

కాని, మళ్లా తొందరపడడం ఎందుకని, శేఖరం ఉత్తరాన్ని జేబులో పెట్టాడు. ఆఫీసర్ గదిలోకి వెళ్లాడు.

'రావడం ఇంత ఆలస్య మేం?'

'పనిలో ఉన్నాను'

'ఇంకా ఆరిటర్న్ పూర్తి కాలేదా?'

'లేదు'

'కారణం?'

'కొంత అయింది'

'మిగిలినది?'

'అవుతుంది'

'ప్రొద్దుటనించీ నిద్రపోతున్నావా?'

'ఇది ఆఫీసని తెల్సును'

'మరి?'

'ఒంట్లో బాగులేక'

'చాల్లే వేషాలు.. తల తిరుగుతోందా, అలాగ జవాబిస్తావ్?'

'మీరు కొంచెం గౌరవంగా మాటలాడతారా?'

'ను వ్వెవరితో మాట్లాడుతున్నావో తెలుసా?'

'తెల్సును. ఇంకొక మనిషితో'

'కళ్లు కనిపిస్తే ఇంకొంచెం గౌరవంగా మాట్లాడుతావ్'

'మరోసారి చెప్తున్నాను. గౌరవంగా మాట్లాడండి'

'అబ్బా! గౌరవం! పెద్ద మాటలు వచ్చాయే!'

'మానవత్వంలో నమ్మకంఉంటే అది చిన్నపిల్లలకి తెలిసేమాట.'

'కవిత్వం కట్టిపెట్టి అవతలకి పో!'

"నోరు మూసుకుని, కూర్చోండి. ఈ ఉత్తరంతీసుకొని, ఈసారి మీరు మీషాహుకార్ల కిచ్చే గౌరవంతో నన్ను చూడకపోతే ఎలాంటి ఫలితాలు వస్తాయో ఆలోచించుకోండి ఇంక మాటలు మీరారా, జాగ్రత్త, సెలవు."

శేఖరం వెనుదిరిగి వెళ్లిపోతున్నాడు. ఆనందరావు ఒక్కసారి 'శేఖరం?' అని అరిచాడు. వినిపించుకోకుండానే శేఖరం ఇంటికి దారితీశాడు.

* * *

శేఖరం తిన్నగా ఇంటికి వచ్చాడు. ఉద్రేకంతో అతని రక్తనాళాలన్నీ తీవ్రంగా పనిచేస్తున్నాయి.

'ఏం ఇంత తొందరగా వచ్చేశావ్?' అంది వదిన.

'ఉద్యోగానికి రెజిగ్నేషన్ ఇచ్చాను.'

ఆమె తెల్లబోయింది.

'ఏమిటది, శేఖరం? హాస్యమాడుతున్నావా?'

'లేదు వదినా. పశువులాగ చూసేవాళ్ల దగ్గర ఏంపని చెయ్యమంటావు? మాటలు మీరాడు టి. యస్. ఓ. చాలాకాలం ఓర్చాను. ఇంక భరించలేకపోయాను.'

'తొందరపడ్డావు శేఖరం. ఈ ఊళ్లో నిన్ను వేయించినదే ఆయనగా? పెద్దవాళ్ల మీద అంత వేగంగా తిరగబడతారా?'

శేఖరం తలవంచుకున్నాడు.

'సరిలే. ఏదో అయింది. బతక లేకపోము. బెంగపెట్టుకోకు'

వదిన శేఖరాన్ని ఆలోచనలో పడవేసింది. ఆనందరావు మంచి స్వభావమూ, మొదట తానా ఊళ్ళో ఉద్యోగం తెచ్చుకోడానికతని సహాయమూ, తనగృహంలో పరిస్థితీ అన్నీ అతన్ని ఆలోచింపజేశాయి.

ఈ ఉద్యోగం పోతే, అన్నయ్య ఎంత కష్టపడాలి మళ్లా? ఆనందరావుకి క్షమాపణ చెప్తే?

ఛీ...అంతకంటే నీచం ఏమిటుంది? ఒకసారి తన గౌరవం అలాగ పోగొట్టుకుంటే జన్మలో ఇక తల ఎత్తక్కర్లేదు.

'వెంకట్రావు అంతా విన్నాడు' కొంచెం తొందరపడ్డావేమో సరేలే. ఏదో అయిందిగా. చూద్దాం...అని మాత్రం అన్నాడు.

కాని శేఖరం చాలా విచారించాడు తన తొందరపాటుకి. రాజీనామా ఇవ్వకుండా ఉంటే చాలా బాగుండు ననుకున్నాడు. అన్నా, వదినా ఏమీ అనలేకనే ఇలాగ ఊరుకున్నారని అతనికి తెలుసును

రాత్రి భోజనాలుచేసి, ముగ్గురూ వరండాలో కూర్చుని ఏదో కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆనాటి ప్రసక్తి రాకుండానే సంభాషణ సాగిపోతోంది బైట "శేఖరం!" అని కేక వినిపించింది. తొందరగా వెళ్లి తలుపు తీశాడు శేఖరం. ఆనందరావుగారు నవ్వుతూ లోపలికి వచ్చారు.

అంతా తెల్లబోయారు.

'నమస్కారం పంతులుగారూ' అని, వెంకట్రావు ఆయనను లోపలికి తీసుకెళ్ళి కూర్చోబెట్టాడు. శేఖరం చాలా సిగ్గుపడుతున్నాడు; ఆ క్షణంలో ఆయన చాలా హృదయవైశాల్యం ప్రదర్శించాడని గ్రహించి.

'మీ రిలాగ దయచెయ్యడం చాలా...'

ఏమనాలో తెలియక ఆగాడు వెంకట్రావు.

'విశేష మేమీ లేదులెండి... మీ శేఖరానికి ఇవాళ నామీద చాలా కోపం వచ్చింది. మరి, నేనూ తొందరపడితే ఎలాగ?' ఆనందరావుగారు నవ్వుతున్నారు. అక్కడ అందరూ చిరునవ్వుతోనే కనిపిస్తున్నారు.

'*Iam Sorry.* ఉద్రేకానికి తట్టుకో

లేక పోయాను. క్షమించండి' అన్నాడు శేఖరం.

'అదేమీ అక్కరలేదులే. నువ్వలాగ ఉద్రేకానికి లొట్టుకుంటే పెళ్ళి అవి ఎలాగ అవుతాయ్?'

అందరూ తెల్లబోయారు.

'అసలు శేఖరాన్ని ప్రత్యేకంగా రాని రంపాన పెట్టాను వెంకట్రావుగారూ. అతనికి కోపం వస్తే తప్పేముంది?'

'అతని ఓర్పుని పరీక్ష చేశాను. చూశారూ, కొత్త ఆత్మగౌరవం ఉన్న మనిషి ఎక్కడ దెబ్బతింటాడో అక్కడ దాకా చూశాను. సరిగ్గా పలికాడు. తన గౌరవం నిలబెట్టుకోడానికి ఉద్యోగానికి రిజిగ్నేషన్ ఇచ్చాడు.

'మనిషిలో ముఖ్యమైనది ఆత్మగౌరవమే కాదూ, వెంకట్రావుగారూ? సమర్థత ఉంది, నీతైనంత వరకూ పోట్లాడని స్వభావం ఉంది. అవసరం వస్తే ఏమైనా చేసి ఆత్మగౌరవం నిలబెట్టుకొనే పౌరుషం ఉంది... ఆస్తులెందుకండీ ఇంక?'

అందరూ వింటున్నారు. ఆనందరావు ఎత్తిపొడుపుగా ఇలాగ అంటున్నాడో, ఆయన ఉద్దేశం ఏమిటో ఎవరికీ బోధపడక తెల్లబోయి ఆయన ముఖంలోకి చూస్తున్నారు.

'పోనీ అంటే ఆఫీసు దాటాక చూశారా ఎంతగా గౌరవించాడో! శేఖరం, నువ్వంటే నాకు చాలా మంచి అభిప్రాయం ఉందోయ్!'

ఆనందరావుగారు చాలా ఉల్లాసంగా కనిపిస్తున్నారు.

'సరే. దానికేంలెండి. మీ బుషులు ఎవరు?'

అర్థంకాక చూస్తూ వెంకట్రావు చెప్పాడు.

'బ్రతికించారు. ఇంక అసలు విషయానికి వస్తాను. తిథీ, నక్షత్రం, అద్భుతంగా ఉన్నాయి. న వారదోషాలు. మీ అబ్బాయికి—అంటే మీ తమ్ముడికి మా అమ్మాయి శోభని ఇస్తానని చెప్పడానికి వచ్చాను. అమ్మాయిని అబ్బాయి చూచాడు... మా తరఫు అంతా ఇష్టమే. ఇంక మీరున్నారు.'

* * *

మరి కొంచెం రోజుల్లో శేఖరం పెళ్ళి అయిపోయింది. ఆశీర్వదిస్తోన్న వదినతో 'మావాడా వదినా, ఆరోజు తొందర పడ్డావన్నావు. ఆ తొందర లేకపోతే...' అన్నాడు శేఖరం.

'ఈ మనది కాకపోను' అని పూర్తిచేసింది వదిన. ★

ముసలమ్మ శపథం

(9-వ పేజీ తరువాయి)

వుండటం చూచి గోపాల్రావును పిలుచుకెళ్ళి వివరంగా చెప్పేడు. గోపాల్రావు ఇతమిద్ధమని తేల్చుకోలేకుండానే పెల్లూరులో దిగిపోయాడు.

రైలుఆగిన ప్రతిస్టేషనులోనూ ఎవరో ఒకరువచ్చి సరళప్రక్కన ఖాళీసీటులో కూర్చోబోవడం - ముసలమ్మ 'ఆ అమ్మాయి పెనిమిటి వస్తాడు' అని చెప్పి సాగనంపడం సూర్యనారాయణ గమనిస్తూనే వున్నాడు.

ఎలాగో మద్రాసు చేరుకొనే సరికి సాయంత్రం అయింది. స్టేషను దగ్గరకు ప్రకాశరావుగారి బావ వెంకటేశ్వరరావుగారూ వచ్చారు. ఎదటిసీటు ముసలమ్మను చూసి - 'పిన్నీ - నీవూ యీ బండికే వచ్చావా' అంటూ ఆమెనూ దింపుకొన్నాడు. సూర్యనారాయణ సామానూ ఆయన దించుకోవడం గమనించి, 'ఏరా-వెంకూ-యీ అమ్మాయి ఎవర్రా?' అన్నది ముసలమ్మ.

'మా బావమరది ప్రకాశరావు పెద్ద కూతురు.'

'పెళ్లికాలేదు గాబోలునుగా?'

'అవును'

'మరి యీ అబ్బాయి ఎవరూ?—'

'ప్రకాశరావు దగ్గర చదువుకునే కుర్రవాడు. మనవాడే.'

'ఓసినీ కడుపు చల్లగుండా ఏమే పిల్లా—ఇందాకటినుంచి ఏమేమో చెప్పితివిగదే!'

వెంకటేశ్వరరావు దిగాలుపడి సూర్యనారాయణవైపు చూచేడు.

'కాదు మామయ్యా - ప్రతివాళ్లూ మమ్మల్ని అడగకుండానే మొగుడూ పెళ్లాల్రకింద లెఖకట్టి మాట్లాడితే ఏం చెయ్యం? కాదని చెప్పినా వినేటట్లు లేరే?' అన్నది ధీమాగా సరళ.

సూర్యనారాయణ చేతిగుడ్డ అడ్డంపెట్టుకొని నవ్వేడు.

'ఓసి భడవా! నిజం - కొత్త పెండ్లికూతురువనీ - నీదో అన్నాంగాని - అయినా... మీ యిద్దరికీ ముడిపెట్టించక పోతే నాపేరు పేరమ్మకాదు చూడు!' అని ముసలమ్మ శపథం పట్టింది.'

సూర్యనారాయణకు యిప్పటికి అర్థమయింది కొత్తదంపతులకు యింత గౌరవం వుంటుంది గాబోలునని. నిజానికి సూర్యనారాయణ వక్కడే ప్రయాణంచేస్తే - రైల్లో నిలబడటానిక్కూడా వీలుండేది కాదు.

ఇంటికి వచ్చేసరికి వెంకటేశ్వరావు గారి భార్యకూడ సమ్మతిగా వున్నట్లు తెలిసింది. సూర్యనారాయణ ఇంటర్వ్యూకి వెళ్ళివచ్చేసరికి ముసలమ్మ ప్రకాశరావుగారికి జాబు వ్రాయిస్తున్నది - 'యీడూ జోడూ బాగావుంది - త్వరగా మూడు ముళ్ళూ వేయించేయ్' అని.

సూర్యనారాయణకూడా కళ్ళు మూసుకొని 'ముసలమ్మ శపథం నెగ్గించు మహాప్రభో!' అని పరాత్పరుడికి విన్నవించుకొన్నాడు. ★